01ATP07_01ATP07.qxd 07-10-2025 PM 10:41 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 08 అక్టోబర్ 2025 పేజీలు : 04

ఉత్తమ జీవిత నిర్మాణాన్ని చూపిన దార్శనికుడు వాల్మీకి మహర్షి

వాల్మీకి మహర్షి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు

- జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

శ్రీ సత్యసాయి జిల్లా, అక్టోబర్ 07, ప్రభాతవార్త ప్రతినిధి

మనిషి అట్టడుగు స్థాయి నుండి అత్యున్నత స్థాయికి ఎలాంటి ఉత్తమ జీవిత నిర్మాణాన్ని నిర్మించవచ్చో చూపిన దార్శనికుడు వాల్మీకి మహర్షి అని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్, పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు ఉద్ఘాటించారు. పుట్టపర్తిలోని అబ్దుల్ కలాం షాదిమహల్ లో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, తెలుగుదేశం పార్టీ పుట్టపర్తి నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, రాష్ట్ర డైరెక్టర్లు, వాల్మీకి కుల సంఘం నాయకులు, హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి, ప్రార్థనా గీతం తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ మనం వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామన్నారు. రామాయణాన్ని లోకానికి పరిచయం చేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అని, రామాయణ మహాకావ్యాన్ని రచించడం ద్వారా సీతా రాముల సద్గుణాలును, గొప్పదనాన్ని చెప్పడంతో పాటు ఆదర్శవంతమైన జీవితం, కుటుంబ విలువల నుంచి పాలనా సూత్రాల వరకు , సమాజ శ్రేయస్సుకు అవసరమైన ఎన్నో జీవన సూత్రాలను తెలియచేసిన వాల్మీకి మహర్షికి మనమందరం రుణపడి ఉన్నామన్నారు. వాల్మీకి మహర్షి 24 వేల శ్లోకాలతో, ఏడు కాండములుతో మానవాళికి అద్భుతమైన రామాయణం కావ్యాన్ని అందిచారన్నారు. ఆదికవి వాల్మీకి రామాయణంలో దాదాపు ఇరవై నాలుగు వేల శ్లోకాలు రాశారని, అందరూ వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దైనందిన జీవితంలో స్ఫూర్తితో జీవించాలన్నారు. వేల సంవత్సరాల క్రితమే జ్ఞానం సంపాదించారని, జ్ఞానం ఒకరి సొత్తు కాదని, కృషి చేస్తే జ్ఞాన సముపార్జన ఎవరికైనా సాధ్యమే అని, అది బోయ వర్గానికి చెందిన మహర్షి వాల్మీకి విషయంలో నిరూపితమైందని అన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి గొప్ప ఆదికవి అని కొనియాడారు. వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అన్ని కులాలను మతాలకు సముచిత స్థానం కల్పించినట్లు తెలిపారు. 7000 సంవత్సరాల క్రితం వాల్మీకి రచించిన రామాయణ కావ్యం ఇప్పటికీ సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చిందన్నారు. బోయ కుటుంబంలో జన్మించిన రత్నాకర్ తనజీవితం లో ఒక వేటగాడిగా, ఒక దొంగగా మారి, ఆ తర్వాత ఒక వాల్మీకి మహర్షిగా రామాయణం లాంటి మహాకావ్యాన్ని రచించడం చూస్తే ఆయన ఒక జీవిత నిర్మాణాన్ని ఎలా మలుచుకోవాలో మనకు చేసి చూపించారన్నారు. వాల్మీకి ప్రతి ఒక్కరూ వాల్మీకి మహర్షి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడే అవకాశం తనకు రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అందుకు వాల్మీకి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకి బోయ సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యేగా తాను ప్రత్యేక చొరవ తీసుకొని కృషి చేస్తానని తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి యుగ పురుషుడని కొనియాడారు. రామాయణంలో శ్రీరామచంద్రుడి పాలన ఎలా సాగిందో వాల్మీకి మహర్షి రామాయణ కావ్యం ద్వారా సమాజానికి చక్కని సందేశాన్ని ఇచ్చారన్నారు. రామాయణాన్ని రచించిన వాల్మీకి చరిత్రలో చిరస్థాయిగా చిరంజీవిగా నిలిచిపోతారన్నారు. బోయలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే వాల్మీకులను ఎస్టీల్లోకి చేర్చాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేస్తూ ప్రత్యేకంగా అభినందించారు. వాల్మీకి బోయ కులస్తులకు బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇప్పించాలని కోరారు. పుట్టపర్తి జిల్లా కేంద్రంలో వాల్మీకి బోయ కమ్యూనిటీ భవన నిర్మాణానికి విగ్రహం ఏర్పాటు చేయాలని బోయ వర్గానికి చెందిన వాల్మీకి సంఘ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చేసిన నృత్యాలు, నాటక ప్రదర్శన లు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఓబులపతి, వాల్మీకి సంఘ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మి నారాయణ, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షులు సి. గంగన్న,టీడీపీ సాధికారత సంఘ అధ్యక్షులు రామాంజనేయులు, టీడీపీ నాయకులు సాకే ఆదినారాయణ,

మహర్షి వాల్మీకికి ఘన నివాళులు

వాల్మీకి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ శర్మ

- మానవాళికి రామాయణం లాంటి మహత్తరమైన గ్రంథాన్ని అందించిన మహానుభావుడు
- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ శర్మ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మానవాళికి రామాయణం లాంటి మహత్తరమైన గ్రంథాన్ని అందించిన మహానుభావుడు వాల్మీకి మహర్షి అని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మలు పేర్కొన్నారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతోత్సవం సందర్భంగా మంగళవారం అనంతపురం నగరంలోని పాతూరు విద్యుత్ కార్యాలయం సమీపంలోని వాల్మీకి సర్కిల్లో ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా శ్రీ మహర్షి వాల్మీకి జయంతోత్సవంను జరుపుతోందన్నారు. ప్రధాన కేంద్రంగా కర్నూలులో పెద్ద ఎత్తున ఒక ఉత్సవంలా, పండుగలా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రతి జిల్లా, మండల స్థాయిలో కూడా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, చరిత్రలో, పురాణాల్లో మనం చిన్నప్పటి నుంచి చదువుకుంటూ పెరిగిన మహనీయుని గాదను మరొక్కసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మానవుడు మారగలడు అనేదానికి వాల్మీకి మహర్షిని మించిన ఉదాహరణ మానవజాతి చరిత్రలో ఎక్కడ వెతికికినా కనిపించదని, వేటతో జీవిస్తున్న ఆనాటి పరిస్థితుల నుంచి రామాయణాన్ని రచించిన మహనీయుడుగా మారడం అనేది కష్టం. ఇష్టంతో మనిషి సాధించలేనిది ఏది లేదని చూపించగలిగిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని అన్నారు. మానవాళికి రామాయణం లాంటి ఒక మహత్తరమైన గ్రంథాన్ని అందించిన మహానుభావుడు మహర్షి వాల్మీకి అని పేర్కొన్నారు. అనంతరం శ్రీ మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి జిల్లా పరిషత్ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, తదితరులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిపిఓ నాగరాజునాయుడు, వాల్మీకి డైరెక్టర్, నాయిబ్రాహ్మణ, ఇతర డైరెక్టర్లు, ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జీతాలు రాలేదు...బిల్లులు రాలేదు...!

- ఐదు నెలలుగా డైట్ బిల్లులు పెండింగ్
- అక్టోబర్ నెల జీతాలు పెండింగ్
- లబోదిబోమంటున్న వార్డెన్లు, వర్కర్లు
- తెలిసినా పట్టించుకోని రాష్ట్ర ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

కొత్త డివిజన్ ఏర్పాటు చేశారు..కానీ టెక్నికల్ సమస్యలు పరిష్కరించకపోవడంతో ఆ డివిజన్ పరిధిలో పనిచేస్తున్న వార్డెన్లకు, వర్కర్లకు జీతాలు మంజూరు కాలేదు. అంతేకాకుండా డైట్ బిల్లులతోపాటు కాస్మోటిక్స్, తదితర బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయం సంబంధిత శాఖ అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. అనంతపురం జిల్లా బీసీ సంక్షేమ శాఖలో గతంలో అనంతపురం, తాడిపత్రి, కళ్యాణదుర్గం మూడు డివిజన్లు ఉండేవి. అయితే ఈ ఏడాది ఏప్రిల్ 1న ఉరవకొండ డివిజన్ ను కొత్తగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ డివిజన్‌తో పాటు రాష్ట్రంలో ఏర్పాటైన ఇతర డివిజన్లలో నాలుగు మినహా మిగిలిన అన్ని డివిజన్లలో టెక్నికల్ సమస్యలు పరిష్కారం అయ్యాయి. ఇంకా నాలుగు డివిజన్లలో టెక్నికల్ సమస్యలు ఉన్నాయి. అందులో ఉరవకొండ డివిజన్ కూడా ఉంది. ఆ డివిజన్ పరిధిలో ఉరవకొండలో మూడు, అమిద్యాల, విడపనకల్లు, వజ్రకరూరు, గుంతకల్లులో రెండు, పాత కొత్తచెరువు, వెంకటాద్రిపల్లి, బెలుగుప్ప, కూడేరు, కనేకల్ కలిసి మొత్తం 13 బీసీ హాస్టల్స్ ఉన్నాయి. ఇందులో వేలాది మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువుతున్నారు. అయితే కొత్త డివిజన్ ఏర్పాటు చేశారు. కానీ అక్కడ టెక్నికల్ సమస్యలను పరిష్కరించకపోవడంతో కొత్త డివిజన్ ఏర్పాటు అయినప్పటి నుండి ప్రస్తుతం వరకు డైట్ బిల్లులు, కాస్మోటిక్స్, ఓఓఈ తదితర బిల్లులు పెండింగ్ లో ఉన్నాయి. అంతేకాకుండా ఆ డివిజన్లో పనిచేస్తున్న వార్డెన్లు, రెగ్యులర్ వర్కర్ల జీతాలు చెల్లించడానికి టెక్నికల్ సమస్యలు అడ్డు రావడంతో ఆగస్టు వరకు పాత డిడిఓ కిందనే జీతాలు చెల్లించడం జరిగింది. కానీ డైట్, కాస్మోటిక్స్, ఓఓఈ, తదితర బిల్లులు పెండింగులో ఉన్నాయి. దీంతో వార్డెన్లు హాస్టల్స్ నిర్వహణ కోసం తమ జేతం డబ్బులను ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా వార్డెన్లు, రెగ్యులర్ వర్కర్లకు అక్టోబర్ నెల జీతాలు చెల్లించకపోవడంతో ఈనెల 2న జరిగిన దసరా పండుగను కూడా సరిగ్గా జరుపుకోలేకపోయారు. ఈ విషయము డివిజన్, జిల్లా, రాష్ట్ర అధికారుల దృష్టికి వెళ్లినప్పటికీ కూడా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప నేటికీ సమస్యను పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఉరవకొండ డివిజన్‌లో ఉన్న టెక్నికల్ సమస్యలను పరిష్కరించడానికి చర్ల తీసుకోవాలని కోరుతున్నారు.

టెక్నికల్ సమస్యలున్నాయి : బీసీ వెల్ఫేర్ డీడీ కుష్బూ కొఠారి

ఈ ఏడాది ఏప్రిల్ 1న ఉరవకొండ డివిజన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఆ డివిజన్ పరిధిలో 13 హాస్టల్స్ ఉన్నాయి. అక్కడ టెక్నికల్ సమస్యలు ఉండటం వలన జీతాలు, డైటు, కాస్మోటిక్స్, తదితర బిల్లులు మంజూరు కాలేదన్న మాట వాస్తవమే. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుంది.

సోలార్ ప్రాజెక్టు కోసం భూసమస్యలు పరిష్కరించాలి

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 07 ప్రభాతవార్త

సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం భూసమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోలార్ ప్రాజెక్టు కోసం భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టు కోసం 5,862 ఎకరాల భూమిని గుర్తించగా, ఇందులో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అత్యధిక ప్రాధాన్యత తీసుకుని నెల రోజుల లోపల భూసమస్యల పరిష్కరించాలన్నారు. భూ సమస్యలలో చిన్నచిన్న వాటిని ముందుగా పరిష్కరించాలని సూచించారు. ఆర్డీఓ, సోలార్ ప్రాజెక్టు, నెడ్ క్యాప్, సర్వే శాఖల అధికారులతో టీంను ఏర్పాటు చేసుకొని రెండు రోజుల్లోగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, సర్వే ఎడి రూప్లనాయక్, ఎపి ఎన్.జి.ఈ.ఎల్ డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఎన్.టి.పి.సి అధికారులు శివకుమార్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

కూటమి పార్టీల ఐక్యతతోనే ఏపీలో సుపరిపాలన

మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్న పూల శివప్రసాద్

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- మార్కెట్ యార్డ్ పాలకవర్గ సభ్యులు రైతుల అభివృద్ధికి పనిచేయాలి.
- రాష్ట్రంలోనే పుట్టపర్తి మార్కెట్ యార్డ్ ను ఆదర్శంగా తీర్చిదిద్దాలి.
- అట్టహాసంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ మరియు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారోత్సవం: పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

సభను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

కొత్తచెరువు అక్టోబర్ 7 ప్రభాత వార్త.

కూటమి పార్టీల ఐక్యతతో నే ఏపీలో సుపరిపాలన సాగుతుందని పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి అన్నారు మంగళవారం కొత్తచెరువు మార్కెట్ యార్డ్ నందు. పుట్టపర్తి నియోజకవర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారోత్సవం జనసేన మండల కన్వీనర్ పూల శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఉమ్మడి జిల్లాల జనసేన అధ్యక్షులు అహుడా చైర్మన్ వరుణ్ ,బిజెపి జిల్లా అధ్యక్ష లు శేఖర్, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా జనసేనకు పార్టీకి చెందిన పూల శివప్రసాద్, వైస్ చైర్మన్ గా టిడిపికి చెందిన సోమగుట్ట ప్రేమ్ నాథ్ రెడ్డితో పాటు 13 మంది డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో రైతులు పడిన కష్టాలు కన్నీళ్లు ఇప్పటికీ చెరిగిపోలేదని అవి జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 మాసాల్లో నే పెన్షన్ పెంచడం, రైతుల అభ్యున్నతికి అన్నదాత సుఖీభవ, మహిళల సంక్షేమం కోసం ఉచిత బస్సు, దీపం పథకం, విద్యార్థులకు తల్లికి వందనం తదితర అనేక సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. ఇదంతా కూటమి పార్టీల ఐక్యతతోనే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సుపరిపాలన సాగిస్తోందని గుర్తు చేశారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు రైతుల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు రాష్ట్రంలోనే కొత్తచెరువు మార్కెట్ యార్డును అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దాలని కోరారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మహిళలకు ప్రత్యేకంగా సముచిత స్థానం కల్పించి మనోధైర్యం కల్పించిందన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ హామీలను అధికారంలోకి వచ్చిన 15 మాసాల్లోనే నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటికి సుమారు 1,50,000 పైగా లబ్ధి చేకూరుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తోందని పేర్కొన్నారు.. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో సామాన్యులకు ధరలు అందుబాటులో ఉండేందుకు అన్ని సరుకులు ,వస్తువులపై ,వాహనాలపై జీఎస్టీ ని పూర్తిగా తగ్గించారని వీటివల్ల పేదలకు ఖర్చులు బాగా తగ్గి వారి ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. పార్టీకి పనిచేసిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. నూతనంగా ఎంపికైన మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ నీ డైరెక్టర్లను పలువురు నేతలు బొకేలు, పూలమాలలు దుస్సేలాల తో ఘనంగా సత్కరించారు

ఈ కార్యక్రమంలో అహుడ చైర్మన్ జనసేన ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు వరుణ్ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్, లాయర్ హరికృష్ణ రామాంజనేయులు, రాయల్ మురళి భవాని రవికుమార్, తదితరులు ప్రసంగించారు. కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా బుద్దల ప్రవీణ గోపీనాథ్ రెడ్డి కంచి సురేష్ నిజాం మస్తానమ్మ కిలారి శ్రీనాథ్ జ్యోతి జయశ్రీ, సుగుణ గోవర్ధన్ నంజప్ప హైమావతి జయరాం నాయక్ నాగరత్నమ్మ మణికుమారి తదితరులను ఎమ్మెల్యే పల్లె సిందూరారెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించి వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నుంచి టీడీపీ ,బిజెపి, జనసేన కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆదికవి మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

- వాల్మీకులతో కలిసి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

మహర్షి వాల్మీకి జయంతి వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే సురేంద్రబాబు, వాల్మీకి మహిళలతో ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

రామాయణ మహా కావ్యం రచించిన మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను కళ్యాణదుర్గం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి సర్కిల్ లో వాల్మీకి మహర్షి విగ్రహానికి కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన మహిళలు నాయకులతో కలిసి ఆయన జయంతి వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామాయణాన్ని రచించడం ద్వారా మానవుల్లో నైతిక విలువలు పెంపొందించాలని శ్రీ సీతారాముల ఆదర్శ దాంపత్యాన్ని లక్ష్మణ శ్రీరాముల అన్యోన్యత సోదర భావాన్ని జీవిత విలువలను చాటి చెప్పారన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలో వాల్మీకి సర్కిల్ ను ఆధునికంగా అభివృద్ధి చేసి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసేందుకు కృషి చేస్తామని హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. ఈ సందర్భంగా వాల్మీకి సోదరులకు మహిళలకు ఆయన మహర్షి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ప్రజా వేదికలో వాల్మీకి చిత్రపటానికి టిడిపి నాయకులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మోరేపల్లి మల్లికార్జున కరణం రామ్మోహన్ చౌదరి వాల్మీకి నాయకులు వై పి రమేష్ బిక్కి రామలక్ష్మి గోవిందప్ప అచ్చుపల్లి అనిత మార్కెట్ కమిటీ చైర్మన్ బోయ లక్ష్మీదేవి వివిధ మండలాల నుండి విశేషంగా తరలివచ్చిన వాల్మీకి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అనంతపురం కలెక్టర్ దృష్టికి రాప్తాడు నియోజకవర్గ సమస్యలు

- మూడు మండలాల పరిస్థితిని వివరించిన ఎమ్మెల్యే పరిటాల సునీత - జిల్లా కలెక్టర్ ఆనంద్ తో మర్యాదపూర్వక భేటీ

రాప్తాడు, అక్టోబర్ 7 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గంలోని సమస్యలను ఎమ్మెల్యే పరిటాల సునీత అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ దృష్టికి తీసుకెళ్లారు. ఇటీవల కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆనంద్ ఐఏఎస్ తో ఆమె మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్‌లో కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం రూరల్ మండలాల సమస్యలను వివరించారు. ఇటీవల పెండింగ్‌లో ఉన్న పనుల గురించి కూడా కలెక్టర్‌కు తెలిపారు. హంద్రీ నీవా ద్వారా నీరు అందించాల్సిన ప్రాంతాల గురించి, ఇళ్ల నిర్మాణం, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు వంటి వాటి గురించి కలెక్టర్ తో చర్చించారు. అన్ని అంశాల మీద కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని ఎమ్మెల్యే సునీత కలెక్టర్ గారిని కోరారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్చం అందజేస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి కృషి

దివ్యాంగుల పట్ల సమాజంలోని అందరూ బాధ్యతగా వ్యవహరించాలి

సుప్రీం కోర్ట్‌పై దాడి దేశ ఆత్మగౌరవంపై దాడి చేసినట్టే..

4 >>

క్రీడల్లో రాణించి ఉన్నత స్థితికి ఎదగాలి దేశ క్రీడా స్ఫూర్తిని చాటి చెప్పాలి ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

విజేత క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థితికి ఎదగాలని క్రీడలలో భారతదేశ కీర్తిని చాటి చెప్పాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో యునెక్సో సన్ రైస్ ఆంధ్రప్రదేశ్ పేరిట నిర్వహిస్తున్న అండర్ 17 బాల, బాలికల బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుది పోటీల్లోవిజేతలుగానిలిచిన బాల,బాలికలకు బహుమతులు అందజేశారు. ట్రోఫితోపాటు ఎమ్మెల్యే సురేంద్రబాబు క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించేందుకు విజేతలు ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు సొంత నిధులు అందజేశారు.బాలర విభాగం విన్నర్ ఈస్ట్ గోదావరి జిల్లాకు చెందిన శ్రీకర్ వెంకట ప్రణీత్, బాలికల విభాగంలో కృష్ణా జిల్లాకు చెందిన గగనశ్రీ చౌదరి నిలిచారు వీరికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు యోనేక్సో, సన్‌రైస్ ఆంధ్రప్రదేశ్ నిర్వాహకులు బహుమతులను అందజేశారు.

ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

డి.హిరెహాళ్ అక్టోబరు 7 ప్రభాతవార్త

వంటగదిని పరిశీలిస్తున్న ఎంపీడీవో, కన్వీనర్

మండల ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గా స్థాయి పెంపొందించిన నందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాస్ నాయక్ తెదేపా మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. మంగళవారం డి.హిరెహాళ్ మండలం హుసగుడం గ్రామంలో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనమును పరిశీలించి మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నారా లేదా అని విద్యార్థులను చారించి సమాచారం తెలుసుకున్నారు. పాఠశాల స్థాయి పెరిగినప్పటికి పాఠశాలలో విద్యార్థులకు సరిపడా తరగతి గదులులేకపోవడంతో విద్యార్థులకు అసౌకర్యంగా ఉందని గదులు ఏర్పాటు చేయాలని పాఠశాల కమిటీ అధ్యక్షుడు వి.రాజు, గ్రామ ప్రజలు ఎంపీడీవో కు విన్నవించగా ఎంపీడీవో, కన్వీనర్ తక్షణమే స్పందించి చర్యలు తీసుకొంటామన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరడంతో ఎంపీడీవో, కన్వీనర్ సానుకూలంగా స్పందించడంతో గ్రామ పెద్దలు వన్నూరప్ప, ఎర్రిస్వామి, హనుమంత, రాజు, అంజి, చంద్ర, గూలె ప్ప తదితరులు వారికి అభినందనలు తెలిపారు.

మనుసుల వలె భూమ్మీద జీవించే హక్కు వన్య ప్రాణులకు కూడా ఉంది ..

డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి

కనేకల్లు అక్టోబర్ 07 ప్రభాతవార్త

వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన కల్పిస్తున్న ఫారెస్ట్ అధికారి దామోదర్ రెడ్డి.

ఈ భూమి మీద జీవించడానికి మనసులకి ఎలా అయితే హక్కు ఉందో అలాగే వన్యప్రాణాలను కూడా జీవించే హక్కు ఉంది వన్యప్రాణులను కాపాడే బాధ్యత మనందరి పైన ఉందని ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి అన్నారు. కనేకల్ మండలం కనేకల్ క్రాస్ నందుగల డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా ఫారెస్ట్ అధికారులు విద్యార్థులకు వన్యప్రాణుల సంరక్షణ వృక్ష సంరక్షణ పై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ 1972 యాక్ట్ ప్రకారం ఎవరైనా అడవుల్లోని జంతువులను సంహరించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి అన్నారు. ఈ భూమి మీద మనుషులకు ఎలా అయితే జీవించే హక్కు ఉందో జంతువులకు కూడా అలాగే జీవించే హక్కు ఉంది. ఈనాడు అడవులను చెట్లను న్యాసనం చేస్తూ వన్యప్రాణులు అంతరించిపోతున్నాయి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ జాతులు సంరక్షణ కోసం సీత అనే వన్యపురాని సంతతి అభివృద్ధి కోసం విదేశాల నుండి తెచ్చి సంతతి అభివృద్ధి పరుస్తున్నారు అన్నారు. నేటి పిల్లలు రేపటి బావి పౌరులు కాబట్టి వృక్ష సంపదని ఎలా కాపాడుకోవాలి దీనివలన ఉపయోగాలు అనార్థాలు వన్య ప్రాణులను ఎలా కాపాడుకోవాలి అనే వాటిపై పూర్తిగా అవగాహన కలిగిన ప్పుడే రాబోయే భవిష్యత్తులో అడవులు వన్యప్రాణులు అంతరించిపోకుండా ఉంటాయన్నారు. అడవుల్లో ఉన్న ఏ ప్రాణి కైనా హాని కలిగించిన చంపిన చట్టపరంగా శిక్ష అమలు అవుతుంది అన్నారు. వన్యప్రాణులను కాపాడుకోవాలి వృక్ష సంపదను కాపాడుకోవాలని అన్నా నినాదంతో నేటి యువత ముందుకు పోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట నాయుడు ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ మహబూబ్ బాషా వైస్ ప్రిన్సిపాల్ రాజేష్ రామకృష్ణ నాయక్ డిడి తిరుపతయ్య ఫారెస్ట్ ఇబ్బంది గురుకుల పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల ఎంపికకు ఆటల పోటీలు

డి.హిరెహాళ్ అక్టోబరు 7 ప్రభాతవార్త

జోనల్ స్థాయి ఆటల పోటీలకు విద్యార్థిని, విద్యార్థుల ఎంపికకు ఉన్నత పాఠశాలల స్థాయిలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు హెచ్ సిద్దాపురం ప్రధానోపాధ్యాయులు గౌరీశంకర్ మంగళవారం ఓప్రకటన ద్వారా తెలిపారు. డి.హిరెహాళ్ మండలం హెచ్ సిద్దాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈనెల 9,10తేదీలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరపున అండర్ 14, అండర్ 17, అండర్ 19విద్యార్థిని, విద్యార్థులకు స్కూల్ గేమ్స్ నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలోనిఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులను జోనల్ స్థాయిలో ఎంపికకు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీలు మండల గేమ్స్ చైర్మన్ హెచ్‌సిద్దాపురం ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల గేమ్స్ కోఆర్డినేటర్ శ్రీమతి అనిత వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులకుర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఈ ఆటల పోటీల కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు పాల్గొంటారని ఆయన చెప్పారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

కుందుర్పి, అక్టోబర్ 7 , ప్రభాతవార్త

వాల్మీకి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో మండల టీడీపీ అధ్యక్షుడు ధనుంజయ ఆధ్వర్యంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాలవేసి పూజలు చేశారు. జై వాల్మీకి మహర్షి అంటూ నినాదాలు చేశారు. వాల్మీకి మహర్షి గొప్పతనాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాధవి, గ్రామ సర్పంచ్ రామ మూర్తి,టిడిపీ టౌన్ కన్వీనర్ రంగనాథ , టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వైభవంగా వాల్మీకి జయంతి వేడుకలు

హిందూపురం అక్టోబర్ 7 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

కమనీయ కావ్యం రామాయణం రచించిన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు హిందూపురంలో అత్యంత వైభవంగా మంగళవారం జరిగాయి. వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణ నేతృత్వం లో జరిగిన ఈ వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు, మహిళలు, యువత భారీగా తరలివచ్చారు. బెంగళూరు రోడ్ లో వాల్మీకి ఆలయం వరకు నిర్వహించిన రథోత్సవ ఊరేగింపులో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కార్యదర్శి డాక్టర్ సురేంద్ర హాజరయ్యారు. అదేవిధంగా టిడిపి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, మున్సిపల్ చైర్మన్ రమేష్, ఎమ్మెల్యే పి ఎ బాలాజీ, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఆనంద్, ఆ పార్టీ యువ నాయకులు వైఎస్ పవన్ కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, రాష్ట్ర డైరెక్టర్ చంద్రమోహన్ యాదవ్ టిడిపి నాయకులు ర్యాలీలో పాల్గొని తదుపరి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాల్మీకి కులస్తులు జై వాల్మీకి జై జై వాల్మీకి అంటూ నినాదాలు చేశారు. వందలాది మంది మహిళలు శిరస్సుపై జ్యోతులను మోస్తూ మొక్కులు చెల్లించుకున్నారు.

కిరికెర పంచాయితీకి ఉత్తమ అవార్డు

హిందూపురం టౌన్ అక్టోబర్ 07 ప్రభాతవార్త

అవార్డు అందుకుంటున్న సర్పంచ్ భాగ్యమ్మ, మూర్తి, కార్యదర్శి నారాయణ

హిందూపురం మండలం కిరికెర పంచాయతీకి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉత్తమ అవార్డు లభించింది. ఈ మేరకు సర్పంచ్ భాగ్యమ్మ మూర్తి, పంచాయతీ కార్యదర్శి నారాయణలు సోమవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతులమీదుగా పుట్టపర్తిలో ఉత్తమ స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా మండలమంలోని పలువురు అధికారులు నాయకులు సర్పంచ్ మూర్తి భాగ్యమ్మ, కార్యదర్శి నారాయణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాగ్యమ్మ మాట్లాడుతూ కిరికెర పంచాయితీని మరింత ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర అవార్డుకు కిరికెర పంచాయతీ ఎంపిక కావడం సంతోషించేదగ్గ విషయమని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తాం

హిందూపురం టౌన్ అక్టోబర్ 07 ప్రభాతవార్త

అవార్డు అందుకుంటున్న సర్పంచ్, కార్యదర్శి.

హిందూపురం మండలం తూముకుంట పంచాయతీని మరింత ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తామని పంచాయతీ సర్పంచ్ రత్నమ్మ, పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్పలు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తూముకుంట పంచాయతీ ఉత్తమ పంచాయతీ గా ఎంపిక కావడంతో సోమవారం పంచాయతీ సర్పంచ్ రత్నమ్మ పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్పలు పుట్టపర్తిలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని పలువురు నాయకులు అధికారులు సర్పంచ్, కార్యదర్శులను అభినందించారు.

కదిరిదేవరపల్లిలో పౌష్టికాహార మాసోత్సవాలు

కంబదూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త

కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఓ పద్మావతి

కంబదూరు మండలం కదిరిదేవరపల్లి అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలను మంగళవారం సిడిపిఓ పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారంతోనే మెరుగైన ఆరోగ్యం సాధ్యమవుతుందన్నారు. సహజ సిద్ధంగా దొరికే కూరగాయలు , పండ్లను తీసుకోవడం వలన అనేక జబ్బుల బారి నుంచి బయటపడవచ్చని అవగాహన కల్పించారు. కావున అంగన్వాడి కేంద్రాలలో తయారు చేసే పౌష్టికాహారాన్ని పిల్లలకు అందించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంతక ముందు సిడిపిఓ పౌష్టికాహార స్టాలును పరిశీలించి, స్వయంగా బాలామృతాన్ని వండి చిన్నారులకు తినిపించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతలో భాగంగా ఇంటి వద్ద చెత్త బుట్టలను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, చిన్నారులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణ పై అవగాహన పెంచుకోవాలి

గుమ్మఘట్ట అక్టోబర్ 07 ప్రభాతవార్త

అవగాహన కల్పిస్తున్న బెట్రీచ్ భారతి,మంగళమ్మ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ,మాస్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ మరియు పులకుంట గ్రామ పెద్దలు మరియు ఆశ ఏ ఎన్ ఎం ఆధ్వర్యంలో మంగళవారం మండలం పరిధిలోని పూలకుంట గ్రామంలో బెట్ రీచ్ భారతి మంగళమ్మ కలిసి పోస్టర్లు డిస్ట్రిబ్యూషన్ చేస్తూ ముఖ్యంగా తిలకిస్తున్న ప్రజలను ఉద్దేశించి. ఐ. ఈ. సి. ఇంటెన్సిఫైడ్ క్యాంపెన్ హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై, సుఖవ్యాధులు , క్షయ వ్యాధి, డ్రగ్స్, మాదకద్రవ్యాల పైన, అవగాహన మీటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, చెడు వ్యాసనాలు డ్రగ్స్, మాదకద్రవ్యాల అలవాటు నో చెప్పండి. అలానే కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ ఏక్ట్ 2017,ఏ. ఆర్. టి మందులు, ఏ పి సాక్స్ యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది అలానే హెచ్.ఐ.వి,ఎయిడ్స్ కరపత్రాలు ప్రజలకు డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బెట్రీచ్ వర్కర్స్ భారతమ్మ, మంగళమ్మ , గ్రామ పెద్దలు రామాంజినప్ప,ఇతరులు, తివిలీ నయమ్మ ఆశ వర్కర్స్ పాలక్క, దుర్గమ్మ, శకుంతల మరియు పీర్ ఎడ్యుకేటర్స్, పాల్గొన్నారు.

జయంతి వేడుకల్లో వైసీపీ నాయకులు

హిందూపురం అక్టోబర్ 7 ప్రభాతవార్త

నాయకులను సత్కరిస్తున్న దృశ్యం

కమనీయ కావ్యం రామాయణం రచించి జగత్తుకు అందించిన మహర్షి వాల్మీకి జన్మదిన వేడుకలు హిందూపురంలో ఘనంగా జరుగగా వైఎస్ఆర్ సీపీకి చెందిన అపార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు. మంగళవారం స్థానిక బెంగళూరులో ఉన్న వాల్మీకి ఆలయంలో జరిగిన పూజల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక తో పాటు ఎంహెచ్ రామంజి తదితరులు హాజరయ్యారు. వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరిని వాల్మీకి సంఘం పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి బూత్ కమిటీ జిల్లా అధ్యక్షులు వాల్మీకి లోకేష్, శబరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన "దుర్గం" నేత ఉమామహేశ్వర నాయుడు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 7 ప్రభాతవార్త :

తాడేపల్లి లో వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డిని కలసిన ఉమామహేశ్వర నాయుడు

పార్టీలో కీలకమైన సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో తనను మెంబర్ గా నియమించినందుకు కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చం, శ్రీవారి ప్రతిమను అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ బలోపేతంకు కృషి చేయాలని జగన్మోహన్ రెడ్డి ఉమామహేశ్వర నాయుడుకు సూచించిన్నట్లు తెలుస్తోంది.

సూపర్ జీఎస్టీ పై అవగాహన ర్యాలీ

కుందుర్పి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

జీఎస్టీ ప్లకార్డులు చేత పట్టుకుని ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

కుందుర్పి మండలం ఆపిలేపల్లి గ్రామంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సూపర్ జీఎస్టీ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ రోజువారి ఉపయోగించే పలు రకాల వస్తువులపై జీఎస్టీ రేట్లు తగ్గించడం జరిగిందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదికి, సీఎం చంద్రబాబుకు ప్రజలంతా కృతజ్ఞతలు తెలిపాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాధవి, మండల విద్యాశాఖ అధికారి లక్ష్మీదేవి, పాఠశాల చైర్మన్ చిరంజీవి, సర్పంచ్ రామిరెడ్డి, డీలర్ విరుపాక్షి పంచాయతీ సెక్రటరీ నవీన్, సచివాలయ ఉద్యోగులు, విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

సంతే కొండాపురంలో వాల్మీకి జయంతి వేడుకలు

వాల్మీకి జయంతి జరుపుకుంటున్న దృశ్యం

బ్రహ్మసముద్రం అక్టోబర్ 7 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలంలోని సంతే కొండాపురం సచివాలయం వద్ద వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్ర పటానికి పూలమాలవేసి ఆయన స్ఫూర్తిని వివరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనిత మల్లికార్జున, సింగల్ విండో అధ్యక్షులు అంకె ఓబులేసు పంచాయతీ కార్యదర్శి అనిత, ప్రధాన ఉపాధ్యాయుడు నాగరాజు, సచివాలయ ఉద్యోగులు టీడీపీ నాయకులు, చనమల్ల ఎరి స్వామి వాల్మీకి సంఘం నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

చిలమత్తూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త

వాల్మీకి జయంతి సందర్భంగా హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ చిలమత్తూరు టిడిపి యువనాయకుడు మల్లికార్జునకు స్వయంగా వాల్మీకి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. అంతేకాకుండా నియోజవర్గంలో ఉన్న పలువురు వాల్మీకి సోదర సోదరీమణులకు స్వయంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ వాల్మీకి మహర్షి చూపిన సత్యం, ధర్మం, సమానత్వం మార్గం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వాల్మీకి సమాజం అభివృద్ధి కోసం తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. అలాగే వాల్మీకి బోయలను ఎస్‌టి జాబితాలో చేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని, వాల్మీకి సమాజానికి రాజకీయ, ఆర్థికంగా బలాన్ని చేకూర్చే దిశగా పనిచేస్తానని ఎమ్మెల్యే బాలకృష్ణ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా హిందూపురం వాల్మీకి సోదర సోదరీమణులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

దస్తగిరిస్వామి జెండా కట్ట సమస్యను పరిష్కరించాలంటూ ధర్నా

గుత్తి, అక్టోబర్ 7 ప్రభాతవార్త

కాలనీవాసులు ధర్నా చేస్తున్న దృశ్యం

పట్టణంలోని సిపిఐ కాలనీలో వెలసిన దస్తగిరిస్వామి జెండా కట్ట సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ కాలనీవాసులు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మంగళవారం బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత 50 ఏళ్ల క్రితం దస్తగిరిస్వామి జెండా కట్టను కాలనీవాసులు కలిసి నిర్మించామని అప్పటి నుండి నేటి వరకు జెండా కట్ట వద్ద గురు, శుక్రవారాల్లో ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుంటున్నారన్నారు. అయితే జెండా కట్ట వద్ద ఉన్న ఓ కుటుంబం ఏకంగా జెండా కట్టకు వెళ్లకుండా అడ్డంగా గోడ నిర్మించారన్నారు. దీంతో కాలనీలో సమస్య మరింత జటిలమైందన్నారు. ఈ విషయంపై గతంలో మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. జెండా కట్టకు అడ్డంగా నిర్మించిన గోడను తొలగించాలని లేనిపక్షంలో ఆందోళన విరమించే ప్రసక్తే లేదన్నారు. మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా ఆందోళనకారులను నచ్చచెప్పేందుకు ప్రయత్నించినా వారు ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కమీషనర్‌తో వాగ్వివాదానికి దిగారు. పరిస్థితి కృతిమించడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. ఆందోళనకారులకు నచ్చజెప్పి అక్కడి నుండి పంపివేశారు. అనంతరం వారు రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ పుణ్యవతిని కలిసి తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సమస్యలను సావధానంగా వింటూ పరిష్కారం చూపిస్తున్న ఎమ్మెల్యే

ప్రజల సమస్యలను ఓపికగా వింటున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం రూరల్ అక్టోబర్ 7 ప్రభాతవార్త

ఒక ప్రజా ప్రతినిధిగా తన వద్దకు సమస్యలతో వస్తున్న ప్రజలతో వారి సమస్యలను సావధానంగా వింటూ పరిష్కార మార్గాలను చూపిస్తూ ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తీసుకుంటున్న చొరవపట్ల సానుకూలత వ్యక్తం అవుతోంది నియోజకవర్గ కేంద్రం కళ్యాణదుర్గంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో మొదట వాల్మీకి జయంతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు అనంతరం స్థానిక పాఠశాలలో వికలాంగులకు ప్రత్యేక ఉపకరణాలను ఉచితంగా అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్గొనగా తమ సమస్యలను విన్నవించడానికి ప్రజలు కూడా తరలివచ్చారు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు పెన్షన్ మరియు విద్యా శాఖకు సంబంధించి సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు కొన్నింటిని అక్కడికక్కడే అధికారులను పిలిపించి పరిష్కార మార్గాలను చూపించారు మరికొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు రెఫర్ చేశారు స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసేటప్పుడు పైకప్పు లేకపోవడంతో బహిరంగ ప్రదేశం ఉండటంతో ఎండ ఎక్కువగా ఉంటుందని సమస్య పరిష్కరించడానికి పైకప్పు ఏర్పాటు చేయాలని స్థానిక కళాశాల సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తామని ఆయన బదులిచ్చారు.అనంతరం ప్రజావేదికలో కూడా ప్రజలసమస్యలను వినతులను స్వీకరించి ఆయామండలాల పరిధి లోని అధికారులతో మాట్లాడించారు ఏది ఏమైనప్పటికీ పేదల సమస్యలను సావధానంగా వింటూ పరిష్కారమార్గాలను చూపెట్టడంసంతృప్తిని కలిగించిందని పలువురు పేర్కొన్నారు ఈ కార్యక్రమాలలో స్థానిక నాయకులు గురు ప్రసాద్ వై పి రమేష్ కుబేర యాదవ్ సర్పంచులు కుమార్ తిమ్మరాజు తిప్పే స్వామి నగేష్ యాదవ్ గోళ్ళ వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

బెలుగుప్ప, అక్టోబర్ 7 ప్రభాతవార్త

వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

బెలుగుప్ప మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయంలో పని చేసే తహశీల్దారు అనిల్ కుమార్, మండల పరిషత్ అధికారి లక్ష్మినారాయణ, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించారు. శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు, అధికారులు మాట్లాడుతూ.. మన రామాయణాన్ని రచించిన ఆది కవి శ్రీవాల్మీకి మహర్షి అని తెలిపారు. అనంతరం ఈ రామయణం 23వేల శ్లోకాలతో రచించిన గొప్ప వ్యక్తి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల డిప్యూటీ తహశీల్దారు మధుసూధన్, ఆర్ఐ నగేష్, ఏపిఓ మురళీ కృష్ణ, విఆర్ఓలు, పంచాయితీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో డ్రైవర్ మృతి

బెలుగుప్ప, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మృతి చెందిన డ్రైవర్ శంకర్‌నాథ్

బ

18న పాఠశాల స్థాయి జెవివి చెకుముకి సంబరాలు

- పోస్టర్‌ను ఆవిష్కరించిన డీఈవో ఎం.ప్రసాద్ బాబు

పోస్టర్లను విడుదల చేస్తున్న డిఇఓ ప్రసాద్ బాబు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సంబరాలు ఈనెల 18న పాఠశాల స్థాయిలో ప్రారంభమవుతున్నట్లు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు తెలియజేశారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు చేత ఆవిష్కరింపజేశారు. గత 35 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల విద్యార్థుల చేత ప్రతి సంవత్సరం ఈ సంబరాలను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా 18న ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం నిర్వహించే పరీక్షలు తర్వాత అత్యధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొంటున్న ఏకైక కార్యక్రమం ఇదేనని ఈ సంవత్సరం కూడా రాష్ట్రంలో దాదాపుగా 4 లక్షల 50 వేలకు పైగా విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు.మన జిల్లాలో కూడా 25 వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా నాయకులు రమణయ్య, కోటేశ్వరప్ప, జెవివి నగర కార్యదర్శి ఎస్.తిరుపాల్, కోశాధికారి ఎం.రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వందల సంఖ్యలో ప్యాప్టో ధర్నాకు లీవ్‌పై వెళ్లిన ఉపాధ్యాయులు..!

ధర్నా చౌక్ వద్ద ధర్నాలో పాల్గొన్న ఫ్యాప్టో నేతలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఫ్యాప్టో సంఘం ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం అనంతపురం జిల్లా నుండి 1596 మంది లీవ్ అప్లై చేసినట్లు సమాచారం. దాదాపు అనంతపురం జిల్లా నుండి 500 నుండి 600 మంది వరకు ఉపాధ్యాయులు విజయవాడలో ధర్నాకు బస్సులు, కార్లు, స్లీపర్ బస్సులు, తుపాను, సుమో తదితర వాహనాల ద్వారా ఉద్యమ సైనికులు చేరుకున్నట్లు తెలుస్తోంది. మన ఫ్యాప్టో పోరుబాట ధర్నాకు సంఘీభావాన్ని తెలియజేస్తూ మన నిరసన సెగను ప్రభుత్వానికి తెలియజేయడానికి దాదాపు 50 శాతం ఉపాధ్యాయులు సెలవులు పెట్టినట్లు తెలియవచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా 10 వేల మంది ఉపాధ్యాయులు ధర్నాలో పాల్గొన్నారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది. ఫ్యాప్టో ధర్నాకు హాజరై భారీ స్థాయిలో విజయవంతం చేసిన ఉద్యమకారులకు అలాగే సెలవు పెట్టి ధర్నాకు సంఘీభావాన్ని తెలియజేసిన అనంతపురం జిల్లాలోని ఉపాధ్యాయ మిత్రులకు ఫ్యాప్టో అనంతపురం జిల్లా శాఖ పక్షాన ధన్యవాదాలు ఉద్యమాభి వందనాలు తెలియజేస్తున్నామని ఫ్యాప్టో సంఘం జిల్లా ఫ్యాప్టో చైర్మన్ శ్రీనివాస్ నాయక్, ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ పురుషోత్తం నేతలు ప్రకటించారు.

భారతావనికి ఆదర్శప్రాయుడు వాల్మీకి మహర్షి

- టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్

వాల్మీకి సోదరులతో టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్.

పామిడి, అక్టోబర్ 07 ప్రభాతవార్త

అఖండ భారతావనికి ఆదర్శప్రాయుడు వాల్మీకి మహర్షి అని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కొనియాడారు. రామాయనాన్ని రచించిన పురాతన భారతీయ కవి, తత్వవేత్త వాల్మీకి మహర్షి జయంతిని మంగళవారం వాల్మీకి సోదరులు ఘనంగా నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఎదురుగా వాల్మీకి మహర్షి విగ్రహానికి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్, వైసీపీ నేత పామిడి వీరాంజనేయులు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ రామాయణ మహాకావ్యాన్ని మానవాళికి అందించిన మహనీయుడు వాల్మీకి మహర్షి అన్నారు. వాల్మీకి మహర్షి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న ఘనత ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఏడిసిసి మాజీ చైర్మెన్, వైసీపీ నేత పామిడి వీరాంజనేయులు మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు రుషులవుతారు.. మహాపురుషులు అవుతారన్న మాటలకు వాల్మీకి మహర్షి జీవితం నిదర్శనం అని తెలిపారు. వాల్మీకి సంఘం అధ్యక్షులు ఈశ్వరయ్య మాట్లాడుతూ వాల్మీకుల సంక్షేమం, వారిని ఎస్టీల్లో చేర్చాలన్న డిమాండ్ ఇప్పటికీ అలానే ఉందని తెలియజేస్తూ హక్కుల సాధన కోసం వాల్మీకి సోదరులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ట్రాక్టరులో వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని పురవీధుల్లో ఊరేగించి అన్నదానం చేశారు. ఈకార్యక్రమంలో పి.కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్ బొల్లు శ్రీనివాసరెడ్డి, టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ జింకల సంజీవకుమార్, మాజీ రూరల్ కన్వీనర్ ముసలిరెడ్డి, పట్టణ అధ్యక్షులు బొమ్మా మోహన్, నాయకకులు కరూరు శివశంకర్, వడ్డే ఆనంద్, ఓబుళాపురం వెంకటేష్, బోయ శేఖర్, సుంకప్ప, పసుల శ్రీరాములు, అప్పన్నగారి కుమార్, నిరంజన్, వాల్మీకి సంఘం నాయకులు బోయ శంకర్, రామచంద్ర, పసుల ఎల్లప్ప, వెంకటరాముడు, నిమ్మకాయల నాగరాజు, నిమ్మకాయల శ్రీనివాసులు, ఎర్రగుడి సుధాకర్, వాల్మీకి సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

గొప్ప ఆది కవి వాల్మీకి మహర్షి

- ఎంపి అంబికా లక్ష్మీనారాయణ

శింగనమల, అక్టోబర్ 7 ప్రభాతవార్త

వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న అంబికా లక్ష్మీనారాయణ

వాల్మీకి మహర్షి గొప్ప రచయిత, ఆది కవి అని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె నమండలంలో నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనకు ధర్మం, న్యాయం, త్యాగం, కరుణ వంటి మానవతా విలువలను నేర్పిందని, ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కృషి, ధైర్యం, భక్తి ఉంటే మనిషి తన జీవితాన్ని మహోన్నతంగా మార్చుకోగలడని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రభుత్వం తరుపున నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

- మహర్షి వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శం
- పలువురు వక్తల ఉద్ఘాటన

కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్ పర్సన్ బోయగిరిజమ్మ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మహర్షివాల్మీకి జయంతివేడుకలు స్థానిక రుద్రంపేట బైపాస్ వద్ద ఉన్నవాల్మీకి భవనంలో మంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరి గాయి. భావితరాలకు మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శమని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. అనంతపురం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, అనంతపురం డివిజనల్ రెవెన్యూ అధికారి కేశవనాయుడు, మాజీ జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ వీరాంజనేయులు, డిపిఓ ప్రభాకర్ నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆదినారాయణ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు తదితరులు వాల్మీకి జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత వాల్మీకి చిత్రపటానికి ముఖ్య అతిథులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్‌డిఓ కేశవనాయుడు మాట్లాడుతూ.. రామాయణాన్ని మహా అద్భుత కావ్యంగా మలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నత వ్యక్తి మహర్షివాల్మీకి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమా నికి ఎంతో ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. జడ్పీ చైర్ పర్సన్ బోయగిరిజమ్మ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి బోయ కులస్తుడు అని, రామనామ స్మరణతో, తపస్సు చేసి ఆత్మ జ్ఞానిగా వెలుగొందిన మహానుభావుడని తెలిపారు. తపస్సు వలన రుషిగా మారి రామాయణాన్ని సుమారు 23 వేల శ్లోకాలతో రచన చేసి భారత వనిలో ఆదికవిగా నిలిచాడని తెలిపారు. ఎమ్మెల్సీ మంగమ్మ మాట్లాడుతూ పుణ్యభూమి, కర్మభూమి మన భారతదేశమని, రామాయణం మానవ పూజ గ్రంథం అన్నారు. అంతటి గొప్ప గ్రంథాన్ని రచించిన మహర్షి వాల్మీకిని స్మరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కుష్మాకొఠారి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం వాల్మీకుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జరిగిన సాంస్కృతి కార్యక్రమాలు, యోగవిన్యాసం ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్‌ఆఫీసర్ సుభాషిని, వీరశైవలింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ స్వప్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు అంకె ఈశ్వర్, కడియాల కొండన్న, లక్ష్మినరసింహమూర్తి, ఆరెకటిక కార్పొరేషన్ డైరెక్టర్ హరికృష్ణ రావు, చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల నరసింహులు రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, ఉద్యోగ సంఘాలు అక్కులప్ప, రమణ, బిసి సంక్షేమ వసతిగృహాల విద్యార్థినీలు, వివిధ బిసి సంఘాల ప్రతినిధులు భాస్కర్ నాయుడు ఓబులేసప్ప, ఈశ్వర్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్లు సుభాషిని, రంగమ్మ, గంగాద్రి, మస్తాన్, బీసీ హాస్టల్స్ వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షులు అశ్వర్థ, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమణితో పాటు పలువురు వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి ఆదర్శం

బుక్కరాయసముద్రం అక్టోబర్ 7 ప్రభాతవార్త

మహర్షి వాల్మీకి జీవితం మానవాళికి ఆదర్శమని మాజీ సర్పంచు ఎస్.నారాయణ స్వామి, మల్లేన్నగారి శీనా అన్నారు. మంగళవారం బుక్కరాయ సముద్రం మండల కేంద్రంలో వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. బుక్కరాయసముద్రం గ్రామంలోని వాల్మీకులు విగ్రహానికి పూల మాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లడుతూ వాల్మీకి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శవంతమని పామరుడుగా ఉన్నటువంటి ఒక వ్యక్తి సన్మార్గంలో నడిచి ఆ భగవంతుని కృప పొంది సాక్షాత్తు రామాయణాన్నే రచించిగలిగెంత ఉన్నత స్థాయికి ఎదగడం గొప్ప అన్నారు.ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని సన్మార్గాన ఉన్నత స్థితికి ఎదగడానికి ప్రయత్నించాలన్నారు. ఆదికవి మహర్షి వాల్మీకి మానవుల మధ్య సంబంధాలను తెలియపరుస్తూ రామాయణం రచించి సమాజానికి అవసరమైన విజ్ఞానం అందించారన్నారు.అనంతరం అన్నదానకార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని వాల్మీకులు అందరు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మురికి కాలువలు శుభ్రం

మురికి కాలువలను జెసిబిలతో శుభ్రం చేయిస్తున్న దృశ్యం

శింగనమల, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామంలో అద్వానంగా పేరుకుపోయిన డ్రైనేజీ కాలువను అంగన్‌వాడీ వద్ద ఉన్న కాలువను శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు చిన్న జలాలపురం టిడిపి నాయకులు సుధాకర్ మంగళవారం జెసిబితో స్వయంగా క్లీన్ చేయించారు.

ప్రతి ఉద్యోగి సంఘంలో సభ్యుడిగా ఉండాలి

సభ్యత్వ నమోదు లో పాల్గొన్న ఏపీ ఎన్జీవో సభ్యులు

అనంతపురం వైద్యం అక్టోబర్ 7 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగి ప్రతి ఒక్కరూ సంఘంలో సభ్యుడిగా ఉండి కోర్కెల సాధనలో ముందుకు నడవాలని ఏపీ ఎన్జీవో నగర అధ్యక్ష కార్యదర్శులు మనోహర్ రెడ్డి, శ్రీధర్ బాబులు అన్నారు. ఏపీ ఎన్జీ జీవో సభ్యత్వ నమోదు ఎన్జీవో సమాచారం అనంతపురం రూరల్ మండలంలోని కురుగుంట, ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు రూరల్ హెల్త్ సెంటర్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. కురుకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో దాదాపుగా 50 మంది వరకు, ఆత్మకూరు ఆసుపత్రిలో 25 మంది వరకు సభ్యత్వ నమోదు తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి, చంద్రమోహన్, ఉమెన్స్ వింగ్ చైర్ పర్సన్ జమీల బేగం, శోభారాణి నాయకులు సుదర్శన్ శ్రీనివాస్ రెడ్డి రాఘవేంద్ర కుమార్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో సంఘంలో సభ్యత్వం తీసుకోవడం లో ఉన్నటువంటి ఆవశ్యకతను వివరించి సచివాలయ ఉద్యోగుల నోషనల్ఇంక్రిమెంట్స్ మరియు అన్ని క్యాడర్ల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చేయగలిగే సత్తా ఒక ఏపీ ఎన్జీ జీవో సంఘానికి ఉందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దలు అలపర్తి విద్యాసాగర్ నాయకత్వంలో ఇప్పటికే అనేక రకమైనటువంటి ఆర్థిక ఆర్థికేత అంశాలు పరిష్కారం కావడం జరిగింది. రాబోవు రోజుల్లో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షన్లకు రావాల్సిన పిఆర్సి, డి ఏ, సిపిఎస్ రద్దు, ఈహెచ్ ఎస్ హెల్త్ స్కీం సరిగా అమలుపరచడం, మరియు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమస్యలను సిబ్బందికి రావలసిన ప్రమోషన్లను, వారికి రావలసిన డ్రెస్ అలవెన్స్ మరియు ఎఫ్ టి ఏ తదితర డిమాండ్ల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

గార్లదిన్నెలో వాల్మీకి జయంతి ఉత్సవాలు

మహర్షి జయంతి ఉత్సవాల్లో ఎం.పి. అంబికా లక్ష్మీనారాయణ

గార్లదిన్నె అక్టోబర్ 07 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాల్లో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబికా లక్ష్మీనారాయణ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం మనకు ధర్మం, న్యాయం, త్యాగం, కరుణ వంటి మానవ విలువలను నేర్పిందని గుర్తుచేశారు..ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తి, కృషి, ధైర్యం, భక్తి ఉంటే మనిషి తన జీవితాన్ని మహోన్నతంగా మార్చుకోగలడని ఆయన చూపించారని పేర్కొన్నారు..

పారిశుద్ధ్య కార్మికులకు ఘనసన్మానం

పారిశుద్ధ్య కార్మికులను సన్మానిస్తున్న చిలకల రాజ్‌గోపాల్.

పామిడి, అక్టోబర్ 07 ప్రభాతవార్త

గుంతకల్లు ఎమ్మెల్యే, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి కమిటీ చైర్మెన్ గుమ్మరూరు జయరాం, టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సహకారంతో సీహెచ్‌సీని మరింత అభివృద్ధి చేస్తామని అభివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజ్‌గోపాల్ పేర్కొన్నారు. పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛ అవార్డును సాధించటంతో మంగళవారం వారిని అభివృద్ధి కమిటీ సభ్యులు చిలకల రాజ్‌గోపాల్ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విధినిర్వాహణలో కలిసికట్టుగా ముందుకెళ్తే విజయం సొంతం అవుతుందని సీహెచ్‌సీ పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛ అవార్డును సాధించటమే అందకు నిదర్శనం అన్నారు. సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యులుగా నియమించి ఇక్కడి అభివృద్ధి కార్యక్రమాల్లో నాకు బాగస్వామ్యం కల్పించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మరూరు ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు చిలకల రాజ్‌గోపాల్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ శివకార్తీక్‌రెడ్డి, డాక్టర్ కమలాదర్, డాక్టర్ శివజ్యోతి, హెడ్‌నర్సులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల క్రీడల ఏర్పాటు అభినందనీయం

- వైసిపి రాష్ట్ర కార్యదర్శి బిసి రమేష్‌గౌడ్

బిసి రమష్‌గౌడ్‌ను సన్మానిస్తున్న క్రీడాకారులు

అనంతపురం సిటీ, అక్టోబర్ 7 ప్రభాతవార్త

జర్నలిస్టు స్పోర్ట్స్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జెశాప్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ ఏర్పాటు చేయడం అభినందనీయమని వైసిపి రాష్ట్రకార్యదర్శి బిసి.రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. ఆర్డిటి స్టేడియంలో నాలుగు రోజులపాటు జెశాప్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ టోర్నీకి ముఖ్య అతిథిగా మంగళవారం ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీలో ఉన్న క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని, ఆల్‌ద బెస్ట్ అంటూ ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు రోజులపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి టీంలను రప్పించి రాష్ట్రస్థాయి రకికెట్ టోర్నీ అనంతపురం వేదికగా చేయడం శుభ పరిణామం అన్నారు. నిత్యం పని ఒత్తిడితో సతమతమయ్యే జర్నలిస్టులకు ఆట విడుపుగా క్రికెట్ టోర్నీని ఏర్పాటు చేసిన జెశాప్ నేతలను ఆయన అభినందించారు. ప్రతి జర్నలిస్టు మానసిక ప్రశాంతత కోసం క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జెశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శిలు జగదీష్, ముడియం ప్రసాద్, వినయ్, ఉమ్మడి అనంతపురం, సత్యసాయి జిల్లాల జెశాప్ అధ్యక్షులు కోనంకి చంద్ర, రామారావు తదితరులు పాల్గొన్నారు.

అర్బన్ లేఔట్లలో లబ్ధిదారులతో ఆప్షన్ మార్పుకోసం అనుమతి తీసుకోండి

-వార్డు అమినిటీలకు కమిషనర్ బాలస్వామి ఆదేశం

హౌసింగ్ సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్, హాజరైన అమినిటీలు, హౌసింగ్ అధికారులు

అనంతపురం అక్టోబరు 07 ప్రభాతవార్త

అర్బన్ పరిధిలో కేటాయించిన లేఔట్లలో ఆప్షన్‌లు మార్పు చేసుకోవడానికి లబ్ధిదారులతో అంగీకరం తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి వార్డు అమినిటీలకు ఆదేశించాడు. మంగళవారం కౌన్సిల్ సమావేశపు హాలులో ఎస్ఈ రాజశేఖర్, హౌసింగ్ డిఈ శ్రీమన్నారయణ ఆధ్వర్యంలో హౌసింగ్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సమీక్ష నిర్వహిస్తున్నామని, ఆప్షన్ -3 కింద 2521 ఇళ్లు పూర్తి అయ్యాయని, వీటిలో పూర్తి అయిన ఇళ్లకు ఆప్షన్-3 నుంచి అప్షన్ 1, 2లోకి మార్చుకోవడానికి సంబంధించి ప్రభుత్వం నుంచి అదనపు మొత్తం ఎస్సీ, బిసి, రూ.50వేలు, ఎస్టీలకు రూ.70వేలు మంజూరైందన్నాడు. కావున ఈ మొత్తాన్ని ఆప్షన్ 1,2 లబ్ధిదారుల అకౌంట్లలో జమచేయబడుతున్నాడు. గత ఏడాది డిసెంబర్ 10 నుంచి పూర్తి అయిన ఇళ్లకు ఆప్షన్ -3 నుంచి అప్షన్ 1,2లోకి మార్చుకోవడానికి లబ్ధిదారులతో అంగీకారం తీసుకోవాలని అమినిటీలకు అదేశించాడు. అదేవిధంగా వివిధ దశలలో వున్న 4,673మంది ఎస్సీ, బిసి, ఎస్టీల లబ్ధిదారులతో అనుమతి తీసుకోవాలని, ప్రతివారం సచివాలయం వారికి కేటాయించిన ఇళ్ల నిర్మాణాల టార్గెట్‌పై సమీక్ష వుంటుందని అందరూ సకాలంలో నిర్మాణాలు చేయించాలన్నాడు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లు శివారెడ్డి,జమీల్ అహమ్మద్, వార్డు అమినిటీలు,సిబ్బంది పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రభుత్వానికి రూ.8వేల కోట్ల రూపాయల భారం పడింది

- చదువుకునే పిల్లల దగ్గర నుంచి ఆసుపత్రికి వెళ్లే వృద్ధుల వరకు మేలు చేకూరింది
- సూపర్ జీఎస్టీసూపర్ సేవ్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రాప్తాడు, అక్టోబర్ 7 ప్రభాతవార్త

జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు భారం పడిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ప్రభుత్వానికి ఇంత భారం అయినప్పటికీ ప్రజల కోసం దీనిని అమలు చేసినట్లు చెప్పారు. రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సూపర్ జీఎస్టీసూపర్ సేవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆమె రాప్తాడులోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వాల్మీకి జయంతి వేడుకల్లో పెద్ద ఎత్తున స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ర్యాలీగా పాఠశాల వద్దకు చేరుకున్నారు. విద్యార్థులకు జీఎస్టీ పై వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఇందులో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే సునీత బహుమతులు అందజేశారు. పాఠశాలలో విద్యార్థులందరికి సొంత ఖర్చులతో నోటు పుస్తకాలు అందజేశారు. ఆ తర్వాత పాఠశాల ఆవరణంలో 80 లక్షలతో నిర్మించిన లైబ్రరీ భవనాన్ని ప్రారంభించారు. పాఠశాల ఆవరణంలో అదనపు గదుల నిర్మాణం ఇతర వాటి గురించి ఉపాధ్యాయులు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకురాగా వాటన్నిటిని త్వరలోనే మంజూరు చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రభుత్వం చేసే కార్యక్రమాల గురించి తెలుసుకోవాలన్నారు. జీఎస్టీ పై చక్కగా అందరికీ వివరించే విధంగా విద్యార్థులు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్నారన్నారు. జీఎస్టీ గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న కారణంగా ప్రజలపై భారం పడుతుందని భావించి రెండు స్లాబులకు తగ్గించారన్నారు. దీనివలన చదువుకునే పిల్లల దగ్గర నుంచి ఆసుపత్రికి వెళ్లే వృద్ధుల వరకు అన్ని వర్గాల వారికి మేలు జరిగిందన్నారు. చాలా వాటి మీద ధరలు కూడా తగ్గాయన్నారు. రాప్తాడు సమీపంలోని పండమేరు వంక వద్ద కోటి 60 లక్షల రూపాయలతో పార్కు నిర్మిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఒక మంచి ఆహ్లాదకరమైన వాతావరణంలో రాప్తాడు మండలం కేంద్రం ఉండే విధంగా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం అనంతరం ఆమె రాప్తాడులో నూతనంగా నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. పనులు వేగవంతంగా చేయాలని.. త్వరలోనే ఇక్కడ క్యాంటీన్ ప్రారంభం కావాలని ఆమె కాంట్రాక్టర్లకు సూచించారు.

అలంకరాయుని పేటలో పర్యటించిన మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

మండల అధికారులతో సమీక్ష సమావేశంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

శింగనమల, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని అలంకరాయుని పేట గ్రామంలో మంగళవారం మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు పర్యటించారు. నేడు గ్రామంలో 98 లక్షల రూపాయలతో చేపట్టనున్న పలు అభివృద్

04ATP13_04ATP13.qxd 07-10-2025 PM 10:42 Page 1

మానవుడు మహనీయుడిగా మారగలనడానికి నిదర్శనం మహర్షి వాల్మీకి

-వాల్మీకి జయంతి వేడుకల్లో రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ టీడీపీ కార్యాలయంలో వాల్మీకి మహర్షి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మానవుడు మహనీయుడిగా మారగలడానికి మహర్షి వాల్మీకి జీవితమే నిదర్శనమని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ కష్టంతో, ఇష్టంతో మనిషి సాధించలేనిది ఏదీలేదని చూపించగలిగిన మహనీయుడు మహర్షి వాల్మీకి అని కొనియాడారు. మానవాళికి రామాయణం లాంటి మహత్తరమైన గ్రంథాన్ని అందించిన మహానుభావుడు మహర్షి వాల్మీకి అని ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వాల్మీకి నాయకులు రేగటినాగరాజు, మోపిడి గోవిందు, సుంకన్న, సుధాకర్, కుమారస్వామి, చెన్నకేశవులు, రామాంజినేయులు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామచంద్రుని దివ్య చరిత్రను అందించిన మహనీయుడు ఆదికవి వాల్మీకి మహర్షి...

ఎమ్మెల్యే రాజు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

మడకశిర టౌన్ అక్టోబర్ 7 ప్రభాతవార్త.

మడకశిర పట్టణంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలలో మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు పాల్గొన్నారు. వాల్మీకి మహర్షి జయంత్రి సందర్భంగా మడకశిర పట్టణంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ ప్రారంభించారు. రక్తదానం చేసేవారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ: ఈ ప్రపంచానికి పరమ పవిత్రమైన రామాయణాన్ని అందించిన వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న చరిత్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికే దక్కుతుంది. వాల్మీకి సామాజికవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రోత్సహించిన ఘనత కూడా సీఎం చంద్రబాబు కే సొంతం. కూటమి ప్రభుత్వంలో వాల్మీకి సామాజికవర్గాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టబోతున్నారు. 2024 ఎన్నికల్లో వాల్మీకి సామాజికవర్గం మొత్తం కూటమి ప్రభుత్వానికి అందించిన సహాయసహకారాలు మరువలేనివి అని ఎం.ఎస్.రాజు అన్నారు. గత 2014 తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలోని వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా తీర్మానం చేయడం జరిగిందని ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో కూడా మైదానపు ప్రాంతంలో ఉన్న వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా అసెంబ్లీ సమావేశంలో మాట్లాడడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ,వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ,మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు,కౌన్సిలర్లు ఉమాశంకర్, శ్రీనివాసులు, హనుమంతు, సుభద్రసుభద్ర,వాల్మీకి సంఘం అధ్యక్షుడు చింతపండు మోహన్, ఓబులేసు, మాధవరాజు, రవీంద్రప్ప, నల్లమల్లప్ప, ఓబన్న, చింతపండు అశ్వత్థ, నరహరి, నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

బాధ్యతాయుతంగా గృహ నిర్మాణ లక్ష్యాలను సాధించండి

నిర్లక్ష్యం చూపితే క్రమశిక్షణ చర్యలు జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

పుట్టపర్తి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

గృహ నిర్మాణాలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా గృహ నిర్మాణ శాఖ అధికారులు బాధ్యతాయుతంగా లక్ష్యాలను వందశాతం సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గృహ నిర్మాణ సంస్థ అధికారులతో గృహ నిర్మాణ కార్యక్రమాల పురోగతి, లక్ష్యాల సాధనపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ అధికారులు లక్ష్య సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో గృహ నిర్మాణ వివరాలు సేకరించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం సాయంత్రం గృహ నిర్మాణ సంస్థపై రెగ్యులర్ సమీక్ష జరుపుతూ పురోగతిని పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను వెంటనే నివేదించాలన్నారు. కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యం చూపితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల వారీగా... ఇంటి స్థలం లేనివారు, స్థలం ఉండి ఇల్లు మంజూరు అయిన వారు, ఇల్లు మంజూరు అయినా కట్టని వారి జాబితాలు వెంటనే సిద్ధం చేయాలని సూచించారు. రామగిరి, కదిరి అర్బన్, గోరంట్ల, ధర్మవరం అర్బన్, పెనుగొండ, సోమందేపల్లి, కనగానపల్లి మండలాల్లో జీరో పురోగతి ఉన్నందున వచ్చే వారంలోగా గణనీయమైన ఫలితాలు చూపాలని, లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు

హాజరైన గృహ నిర్మాణ శాఖ అధికారులు

తీసుకుంటామని సంబంధిత గృహ నిర్మాణ అధికారులను హెచ్చరించారు. అదనపు నిధులు పొందిన లబ్దిదారులు (ఎస్సీ, బిసి లకు ..50,000, ఎస్టి లకు ..75,000) ఇళ్లను తక్షణమే పూర్తి చేయాలని, ఈ మేరకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తయిన ప్రతి ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి కే. వెంకటనారాయణ, ధర్మవరం డివిజన్ ఇంజనీరు లక్ష్మీనారాయణమ్మ, పుట్టపర్తి, రాప్తాడు, పెనుగొండ, ధర్మవరం ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు జి. శ్రీనివాస్, బి. శంకర్ లాల్, బి. శివకుమార్, ఎన్. వెంకటేశ్వర్లు, సహాయక ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ క్రీడలను విజయవంతం చేయాలి

- ఆయా శాఖల అధికారులు సహకరించాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఓ ,ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 07 ప్రభాతవార్త

ఆనంతపురం జిల్లాలో నవంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్క్ృతిక ఉత్సవములు 2025ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్క్ృతిక ఉత్సవములు 2025పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 7, 8, 9 తేదీల్లో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్క్ృతిక ఉత్సవములు నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో జరుగుతుండగా, క్రీడలు సజావుగా నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని, సమన్వయంతో పని చేయాలన్నారు. ఏర్పాట్లలో ఏదైనా సమస్య ఉంటే డిఆర్ఓతో సమన్వయం చేసుకోవాలన్నారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చే ఉద్యోగుల కోసం అన్ని వసతులు కల్పించాలన్నారు. ఉద్యోగులకు అవసరమైన రవాణా సౌకర్యం కల్పించాలని, క్రీడల ప్రారంభ, ముగింపు వేడుకలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఫైర్ మరియు భద్రత ఏర్పాట్లు చేయాలని, తగిన సిబ్బందిని నియమించి ఏరోజుకారోజు చెత్తను తొలగించాలని నగర పాలక సంస్థ కమిషనర్, డిపిఓలకు సూచించారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, 108 అంబులెన్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పనిచేసి రెవెన్యూ క్రీడలను సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్, అమరావతి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి చీఫ్ సెక్రటరీ, సీసీఎల్ఏ, ఉన్నతాధికారులు వచ్చే అవకాశం ఉందని, అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి. రామకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, ఆర్డీవోలు కేశవ నాయుడు, వసంత బాబు, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, మైన్స్ డిడి ఆదినారాయణ, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిఐసీ జిఎం శ్రీనివాసరావు, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు, సెక్రటరీ సోమశేఖర్, జేఎన్టీయూ అధికారి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, డిఎస్డిఓ, ఆర్డీటి ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి సన్మార్గాన్ని సూచించిన మహనీయుడు వాల్మీకి మహర్షి

- వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత

వాల్మీకి మహర్షికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే సునీత, ఇతర నాయకులు

అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

ప్రపంచంలో మానవాళికి సన్మార్గాన్ని సూచించిన గొప్ప మహనీయుడు వాల్మీకి మహర్షి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాల్మీకి కులానికి చెందిన టిడిపి నాయకులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. రామాయణం అనే పవిత్రమైన గ్రంథాన్ని రచించి... చరిత్రలో ఎప్పటికీ వాల్మీకి మహర్షిగా నిలిచిపోయారన్నారు. ఆయన రచించిన గ్రంథం రానున్న తరాలకు కూడా ఆదర్శంగానే ఉంటుందని అభిప్రాయపడ్డారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వాల్మీకులకు మొదటి నుంచి రాజకీయంగా ప్రాధాన్యత కల్పించింది.. తెలుగుదేశం పార్టీనేనని ఆమె స్పష్టం చేశారు.

శతజయంతి ఉత్సవాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన ఆర్.జె.రత్నాకర్

శ్రీ సత్యసాయి జిల్లా , అక్టోబర్ 7, ప్రభాతవార్త ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తున్న శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టి ఆర్.జె.రత్నాకర్

రాబో నవంబర్ నెలలో వైభవోపేతంగా నిర్వహించనున్న భగవాన్ సత్యసాయిబాబా శత జయంతి ఉత్సవాలలో పాల్గొనా లని తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్. జె.రత్నాకర్ ఆహ్వానించారు. ఈ మేరకు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వ కంగా కలుసుకుని సత్యసాయి శతజయంతి వేడుకలకు విచ్చేయాలని ఆహ్వానించినట్లు ప్రశాంతి నిలయం మీడియా వర్గాలు తెలిపాయి. ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడు తూ భగవాన్ సత్యసాయి బాబా విద్య, వైద్యం, త్రాగునీరు రంగాలలో చేసిన సేవలు అజరామరమని కొనియాడడం జరిగిందన్నారు. తెలంగాణలో మహబూబ్ నగర్, మెదక్ జిల్లాల్లో తాగునీటి పథకాన్ని బాబా ఆ రోజుల్లోనే అందివ్వడం జరిగిందని స్మరించుకున్నట్లు తెలిపారు. తద్వారా ఆయా జిల్లాలో వేలాది మందికి త్రాగునీటి సమస్యను తీర్చిన ఘనత సత్యసాయిబాబా కే దక్కుతుందన్నారు. భగవాన్ బాబా చేపడుతున్న సేవా కార్యక్రమాలకు, బాబా నిర్యాణం అనంతరం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ నిర్విరామంగా కొనసాగించడం పట్ల హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులను అభినందించినట్లు తెలియజేశారు.

గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే జె.సి

పెద్దపప్పూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త

గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జె.సి

పెద్దపప్పూరు మండలం అమ్మలదిన్నె గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుని వాటికి సత్వరమే పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డ్రైనేజి సమస్యపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

సుప్రీం కోర్టుపై దాడి దేశ ఆత్మగౌరవంపై దాడి చేసినట్టే..

- వైయస్సార్సీపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి న్యాయవాది పేరూరు నాగిరెడ్డి

అనంతపురం, అక్టోబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

నాగిరెడ్డి

మన రాజ్యాంగానికి ప్రాణం పోసిన దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టుపై దాడి చాలా గర్హనీయమైనదని న్యాయవాది పేరూరు నాగిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆయన సోమవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో సుప్రీంకోర్టుపై దాడిని దేశవ్యాప్తంగా అన్ని వర్గాలు ప్రతి ప్రజాస్వామ్యవాది ఖండించాలని పిలుపునిచ్చారు. న్యాయవ్యవస్థ,ఆ రాజ్యాంగానికి రక్షకుడు సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఆయన ప్రజాస్వామ్యానికి శ్వాస, ప్రతి పౌరుడి హక్కులకు రక్షకుడు, అన్యాయం ఎదురైనప్పుడు ఆశ్రయంగా నిలిచే చివరి దీపస్తంభం ఆయన పేర్కొన్నారు. ఇలాంటి గొప్ప న్యాయబస్ వ్యవస్థకు అత్యున్నతమైన న్యాయాధిపతిగా భావించే సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై దాడిని ఊహించలేమన్నారు. ఇలాంటి ఘటన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు ముప్పు లాంటిదని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి పవిత్రమైన వ్యవస్థలో అత్యున్నతమైన స్థానంలో ఉండే భారత సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ గారిపై దాడి ఇది కేవలం వ్యక్తిపై దాడి కాదు, ఇది భారత రాజ్యాంగంపై దాడి గా అభివర్ణించవచ్చన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై దాడి న్యాయవ్యవస్థకే ఇది మచ్చ లాంటిదని పేర్కొన్నారు. న్యాయస్థానం స్వతంత్రంగా ఉన్నప్పుడే దేశం బలంగా నిలుస్తుందని అన్నారు. న్యాయమూర్తుల గౌరవం దెబ్బతిన్నా, దేశ ప్రతిష్ఠ కూలిపోతుందని అన్నారు. మన న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టుకుందాం, సుప్రీం కోర్ట్ గౌరవాన్ని కాపాడటం అంటే భారతదేశం తలెత్తి నిలబెట్టడమే అన్నారు.

ప్రజా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి కృషి

-ప్రజా దర్బార్‌లో రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో సమస్యలు వింటున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, అక్టోబర్ 7 ప్రభాతవార్త

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు మంత్రికు వివిధ సమస్యలను తెలియజేసి వినతి పత్రాలను అందించారు. వెంటనే స్పందించిన మంత్రి వివిధ శాఖల అధికారులకు ఫోన్‌చేసి సమస్యలను వివరించి వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వివిధ సమస్యలను పరిష్కరించినందుకుగాను పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన పలువురు మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. సీఐ బి.మహానంది సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

మంత్రి పయ్యావుల కేశవను సత్కరించి మెమోంటోను అందిస్తున్న చేనేతలు

వాల్మీకి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ

వాల్మీకి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎంపి అంబికా లక్ష్మినారాయణ, వాల్మీకి జయంతి వేడుకల్లో ఇతర నాయకులతో కలిసి పాల్గొన్న ఎంపి

అనంతపురం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం పట్టణంలోని వాల్మీకి భవన్‌లో వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహర్షి వాల్మీకి భారత ప్రథమ కవి, ఆదికవిగా, మహోన్నతమైన రామాయణం రచించి ప్రపంచానికి నీతి, ధర్మం, ప్రేమ, త్యాగం వంటి మానవ విలువలను చూపించారన్నారు. ఆయన జీవితం మనకు ఒక గొప్ప స్ఫూర్తి, కర్మతో మనిషి తన జీవితాన్ని మార్చుకోగలడనే సత్యాన్ని ఆయన నిరూపించారన్నారు. ఆయన స్ఫూర్తితో మనమందరం న్యాయం, నీతి, సమానత్వ మార్గంలో ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.

దివ్యాంగుల పట్ల సమాజంలోని అందరూ బాధ్యతగా వ్యవహరించాలి

- దివ్యాంగులను చిన్నచూపు చూడవద్దు - ప్రతి మండల కేంద్రంలోనూ శిబిరాలను ఏర్పాటు చేయండి. ఎమ్మెల్యే అమిలినేని.. - దివ్యాంగులు ఎవరైనా పరికరాలు అందజేసేందుకు కృషి చేయాలి

దివ్యాంగుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే, దివ్యాంగులతో కలిసి ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 7 ప్రభాతవార్త

దివ్యాంగుల పట్ల సమాజంలోని అందరూ బాధ్యతగా వ్యవహరించాలని, దివ్యాంగులకు అవసరమైన సహాయ సహకారాలను అందించడంలో సానుకూలంగా ఉండాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భవిత కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు అవసరమైన పరికరాలను గుర్తించి, అందచేయాలనే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ ప్రతి మండల కేంద్రంలోను దివ్యాంగ విద్యార్థులకు, దివ్యాంగుల కోసం ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి వారికి పరికరాలు, అవసరమైన సదరం సర్టిఫికెట్లు మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. అధికారులు దివ్యాంగుల సమస్యలు తెలుసుకుని వారికి సదరం సర్టిఫికెట్, పింఛన్లు, దివ్యాంగ పరికరాలను అందించి వారిని ఆదుకోవాలన్నారు.. ప్రతి గ్రామంలోనూ పర్యటించి దివ్యాంగులను గుర్తించి శిబిరాలను ఏర్పాటు చేయాలని, తాము కూడా అవసరమైతే ఏదైనా కంపెనీ వారితో మాట్లాడి సీఎస్సార్ ఫండ్ తీసుకువచ్చి ఆదుకోవడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. దివ్యాంగులను ఎవరు చిన్న చూపు చూడవద్దని వారికి తోడ్పాటు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున మండల కన్వీనర్ గోళ్ళ వెంకటేశులు మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీదేవి వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ వైపి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అలంకరాయునిపేట గ్రామాభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

శింగనమల, అక్టోబర్ 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని అలంకరాయుని పేట గ్రామాభివృద్ధిపై శింగనమల ఎమ్మెల్యే బండారుశ్రావణిశ్రీ ఆధ్వర్యంలోజిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మడకశిర ఎమ్మెల్లేయ ఎంఎస్.రాజు పాల్గొన్నారు. మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు స్వగ్రామం అలంకరాయుని పేట గ్రామంలో దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యల పరిష్కారం, గ్రామాభివృద్ధి పనుల వేగవంతంపై ఎమ్మెలే్య బండారు శ్రావణిశ్రీతో కలిసి అధికారులతో చర్చించారు.

ఈనెల 10న అంతర్జాతీయ బాలిక దినోత్సవం - ఐసిడిఎస్ పిడి ప్రమీల

పుట్టపర్తి (కల్చరల్), అక్టోబరు 7, ప్రభాతవార్త

అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 10న శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా నందలి అన్ని గ్రామాలు మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించడం జరుగుతుందని ఐసిడిఎస్ పిడి ప్రమీల మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో భాగంగానే ప్రతి సచివాలయం పరిధిలోని పాఠశాల నందు బాలుల హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాలు, వ్యక్తిగత పరిశుభ్రత, అనీమియా, విద్య యొక్క ప్రాధాన్యత, ఫైనాన్షియల్ లిట్రసి, నాయకత్వ లక్షణాలు మొదలగు వాటిపైన పాఠశాలలో ఉండే పిల్లలకు ఎస్సే కాంపిటీషన్స్ ఎలక్యూషన్ స్పోర్ట్స్ కల్చరల్ ఆక్టివిటీల నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో విజేతలను మండల స్థాయిలో 10వ తేదీ జరిగే కార్యక్రమంలో లో బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 10వ తేదీ నందు కిషోర్ వికాసం సంబంధించిన 12 అంశాలు గురించి పిల్లలకు అవగాహన కల్పిస్తూ బాలిక యొక్క విశిష్టతను తెలియజేయడం జరుగుతుంది. అందులో భాగంగా మండల స్థాయిలోని అధికారులు,ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు,మండల సమైక్య లీడర్లు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొనడం జరుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.